ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వార్తలు
శుక్రవారం 16 ఆగస్టు 2024 | 5

ద్రాక్షారామ, ఆగస్టు 15: ద్రాక్షారామ పంచాయతీ ఆధ్వర్యంలో 125 అడుగుల జాతీయ పతాకంతో ద్రాక్షారామలో గురువారం ప్రదర్శన జరిపారు. ఈ కార్యక్రమం ఆద్యంతం స్ఫూర్తిదాయకంగా నిలిచింది..


మహాత్ముల విగ్రహాలకు నమస్కరిస్తున్న కలెక్టర్


గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి సుభాష్


దేవదాయ శాఖ ఆధ్వర్యంలో శకట ప్రదర్శన


ద్రాక్షారామంలో జాతీయ జెండా ప్రదర్శన


మండపేట మండలం ద్వారపూడిలో భారీ జాతీయ జెండా ప్రదర్శన


పావురాలను ఎగురవేస్తున్న మంత్రి, అధికారులు


జాతీయ జెండా వందనం

జైహింద్

అమలాపురంలో వేడుకగా స్వాతంత్ర్య దినోత్సవం

ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సుభాష్

అధికారులకు ఉత్తమ సేవా పురస్కారాలు

అమలాపురం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): 78వ స్వాతంత్ర్య వేడుకలు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో అత్యంత వేడుకగా గురువారం జరిగాయి. జిల్లా కేంద్రమైన అమలాపురంలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో జరిగిన వేడుకలకు జిల్లా నలు మూలల నుంచి అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథిగా హాజరై స్టేడియంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ నిషాంతి, జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరావు హాజరయ్యారు.


మంత్రి సుభాష్ ప్రసంగం


సాంస్కృతిక ప్రదర్శన

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలు ఆధ్వర్యంలో చేపట్టే పథకాలకు సంబంధించిన శకటాలను ప్రదర్శించారు. వాటిలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగే అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆ

శకటాల ప్రదర్శన

శకటాన్ని అందంగా అలంకరించారు. అదే విధంగా అన్న క్యాంటీన్, ఉచిత ఇసుక విధానం తెలియచేసే వాహనంతో పాటు దేవదాయ, ధర్మదాయ శాఖ, అగ్నిమాపక శకటం, 108, 104 శకటాలను పెరేడ్‌లో అతిథుల ముందు ప్రదర్శించారు. వీటిలో డీఆర్‌డీఏ శకటానికి ప్రథమస్థానం, ఉచిత ఇసుక విధానానికి సంబంధించిన శకటానికి ద్వితీయ స్థానం, అన్న క్యాంటీన్‌కు సంబంధించి తృతీయ స్థానం లభించింది. వీరికి మంత్రి సుభాష్, కలెక్టర్ మహేష్‌కుమార్ చేతులు మీదుగా ప్రశంసా పత్రాలను అందించారు.

ఆకట్టుకున్న కార్యక్రమాలు

స్వాతంత్ర్య దినోత్సవ పెరేడ్‌లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులతో కళా బృందాలు చేపట్టిన ప్రదర్శనలు అతిథులు, ఆహూతులను అలరించాయి. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని వివరిస్తూ విద్యార్థుల ప్రదర్శనలు సాగాయి. ప్రధానంగా యోగాసనాలతో చేసిన ప్రదర్శన, అభివృద్ధి భారతం, పుణ్యభూమి నాదేశం, 1957 సిపాయిల తిరుగుబాటు, ప్లాస్టిక్ నిషేధం, వందేమాతరం, హర్‌ఘర్ తిరంగా ప్రదర్శనలు అలరించాయి. సాంస్కృతిక ప్రదర్శనలో గుడిమెళ్లలంక జడ్పీ ఉన్నత పాఠశాల ప్రథమ, సమనస గురుకుల పాఠశాల ద్వితీయ, విలస ఉన్నత పాఠశాల తృతీయ, సమనస ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాలుగో స్థానం సాధించాయి.

అభివృద్ధి..సంక్షేమమే లక్ష్యంగా ముందుకు

కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

అమలాపురం, ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను పారదర్శకంగా చేపట్టనున్నామని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలతో వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందన్నారు. అయినా చంద్రబాబు ప్రతి రూపాయి ప్రజలకు జవాబుదారీతనంతో ఖర్చు చేస్తున్నారని సుభాష్ అన్నారు. 78వ స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా అమలాపురం బాలయోగి స్టేడియంలో గురువారం కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా జిల్లాలో సంక్షేమ పథకాలపై ఆయన మాట్లాడారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 1207 క్వింటాళ్ల విత్తనాలను రైతులకు రాయితీపై అందిస్తున్నామన్నారు. జిల్లాలో 32,561 మెట్రిక్ టన్నుల ఎరువులు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. కౌలు రైతులకు 44 వేల పంట సాగు పత్రాలను అందించామన్నారు. కోనసీమ ప్రజల చిరకాల వాంఛ కోటిపల్లి- నర్సాపురం రైల్వే లైను ప్రాజెక్టు ఎలైన్‌మెంట్‌ను త్వరలోనే అన్ని వర్గాల ఆమోదంతో నిర్ణయించి రైల్వే లైను ప్రాజెక్టును పూర్తిచేస్తామని చెప్పారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా 5,47,723 మంది కార్డుల దారులకు 7778 మెట్రిక్ టన్నుల పోర్టుఫైడ్ బియ్యాన్ని ప్రతి నెల ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. గ్లోబలైజేషన్‌లో భాగంగా జిల్లాలోని 166 పీఎసీఎస్‌లను కంప్యూటరైజ్ చేశామన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరును విద్యార్థులకు అందించే కిట్లకు సర్వేపల్లి రాధాకృష్ణన్ పేర్లను ప్రభుత్వం పెట్టడం అభినందనీయమన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకంలో భాగంగా జిల్లాలో 2,42,200 మందికి ప్రతి నెల రూ.100.83 కోట్లు పింఛన్లుగా ఇంటింటికీ పంపిణీ చేస్తున్నామన్నారు. ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో 57 లక్షల పనిదినాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 43.59 లక్షల పనిదినాలు కల్పించి రూ.17.34 కోట్లు వేతనాలుగా అందించామన్నారు. ఈ శ్రమ్ పోర్టల్ ద్వారా 2,63,672 మంది అసంఘటిత రంగ కార్మికులను నమోదు చేశామన్నారు. కలెక్టర్ చైర్మన్‌గా ఉన్న జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ ద్వారా బాలకార్మిక రహిత జిల్లాగా చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.


రాయవరం భాష్యం స్కూల్లో సమరయోధుల వేషధారణలు

గౌరవ వందనం

జాతీయ జెండాను ఎగురవేసిన వాసంశెట్టి సుభాష్‌తో పాటు కలెక్టర్ మహేష్‌కుమార్, ఎస్పీ కృష్ణారావు పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ప్రత్యేక వాహనంలో పోలీసులు, ఎన్‌సీసీ క్యాడెట్‌ల నుంచి వందనాన్ని స్వీకరించిన అనంతరం వేదికపై ఆశీనులయ్యారు. అనంతరం జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, న్యాయమూర్తులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పోలీసుల పెరేడ్‌ను తిలకించారు.


కేంద్ర పాలిత ప్రాంతం యానాంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమం ప్రదర్శన


మామిడికుదురు: భరతమాత వేషధారణలో విద్యార్థులు

చిరు వ్యాపారి దేశభక్తి


ప్రదర్శన నిర్వహిస్తున్న సుబ్బారావు

పి.గన్నవరం, ఆగస్టు 15: ద్విచక్ర వాహనానికి జాతీయ జెండాలను అందంగా అలంకరించుకుని అమలాపురం, కొత్తపేట డివిజన్ పరిధిలో ర్యాలీ నిర్వహించి దేశభక్తిని చాటుకున్నాడు ఓ చిరు వ్యాపారి. మలికిపురం మండలం మోరి గ్రామానికి చెందిన ఏలూరి శివవెంకటసుబ్బారావు తన ద్విచక్ర వాహనంపై వామ్ముఅరుకును ఊరూరా విక్రయించుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. అయితే గత పదేళ్లుగా స్వాతంత్ర దినోత్సవం రోజున తన ద్విచక్ర వాహనాన్ని జాతీయ జెండాలతో అలంకరించుకుని సమీప మండలాలతో పాటు పశ్చిమ గోదావరి జిల్లాలోని పలు పట్టణాల్లో ర్యాలీ నిర్వహిస్తున్నాడు.


శకటాల ప్రదర్శనలో భాగంగా నమూనా ఆలయ శకటం


పింఛన్ల పంపిణీకి సంబంధించి ఏర్పాటు చేసిన శకటం


ఉచిత ఇసుక విధానంపై శకటం


బాలయోగి స్టేడియంలో సాంస్కృతిక ప్రదర్శన

జిల్లా ఉత్తమ సేవా పురస్కారాలను ఎనిమిది మందికి అందజేశారు. వీరిలో అమలాపురం ఆర్డీవో జి.కేశవర్ధనరెడ్డి, కొత్తపేట ఆర్డీవో జీవీవీ సత్యనారాయణ, రామచంద్రపురం ఆర్డీవో ఎస్.సుధాసాగర్, డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ వి.శివశంకరప్రసాద్, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, జిల్లా పరిశ్రమల కేంద్ర మేనేజర్ పీకేపీ ప్రసాద్, పంచాయతీ రాజ్ ఎస్ఈ కె.చంటిబాబు, రామచంద్రపురం మున్సిపల్ కమిషనరు బి.శ్రీనివాసు ఉన్నారు. వీరితో పాటు జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన 245 మంది ప్రభుత్వ ఉద్యోగులకు ఉత్తమ సేవా పురస్కారాలను అందచేశారు. ప్రత్యేకంగా ఉత్తమ సేవలను అందించిన 13 మందికి విశిష్ట సేవా పురస్కారాలు అందించారు. వారిలో పి.గన్నవరం కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వి.మురళీమోహన్‌కృష్ణ ఇటీవల వరదల సమయంలో పలువురు ప్రాణాలను కాపాడినందుకు గాను సేవా పురస్కారం అందజేశారు. వీరితో పాటు వివిధ విభాగాలలో ఎంపీటీసీ మోటూరి కనకదుర్గ-వెంకటేశ్వరరావు, డి.అభిరామ్,షేక్ రెహమాన్, పీవీ ప్రసాద్, బీహెచ్‌వీ సుబ్రహ్మణ్యం, డాక్టర్ శివగాయత్రి, కె.లచ్చారావు, నరసింహ రావు తదితరులు ఉన్నారు. వారికి పురస్కారాలు అందించారు.


ఉత్తమ సేవా పురస్కారం అందుకుంటున్న అమలాపురం ఆర్డీవో కేశవర్ధనరెడ్డి


రామచంద్రపురం ఆర్డీవో సుధాసాగర్


కొత్తపేట ఆర్డీవో సత్యనారాయణ


డీఆర్డీఏ ఏపీడీ శివశంకర ప్రసాద్


పురస్కారం అందుకుంటున్న డ్వామా పీడీ మధుసూదన్


జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ ప్రసాద్


పంచాయితీరాజ్ ఎస్ఈ కె.చంటిబాబు

పురస్కార గ్రహీతలు వీరే

త్రివర్ణ సంబరం



మధురపూడి విమానాశ్రయంలో త్రివర్ణ ధగధగలు



జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

స్వాతంత్ర్య ఫలాలు ప్రతిబింబించాలి : పీడీజే సునీత

రాజమహేంద్రవరం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలాలను నేడు అనుభవిస్తున్నామని, అందరం వారికి రుణపడి ఉంటామని.. ఆ స్ఫూర్తి ప్రతి కోర్టులోనూ ఉండే విభాగాల్లో ప్రతిబింబించే విధంగా ఉండాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కోర్టు ఆవరణలో గురువారం ఆమె జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి, దసరా, దీపావళి పండుగల మాదిరిగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ఆనందకరమన్నారు. జ్యూడీషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హాలులో జిల్లా కోర్టు పరిపాలన అధికారి ప్రసన్నకుమారి, జిల్లా కోర్టు ఆవరణలోని హాలులో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తవ్వ త వీరేంద్రనాథ్ జాతీయ జెండాను ఎగురవేశారు. కోర్టుల సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.



విమానాశ్రయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎయిర్‌పోర్టు డైరెక్టర్ జ్ఞానేశ్వర్

మధురపూడి విమానాశ్రయం వద్ద ప్రత్యేక అలంకరణ

కోరుకొండ, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం మధురపూడి విమానాశ్రయం వద్ద ప్రత్యేక అలంకరణ చేశారు. విమానాశ్రయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. విమానాశ్రయ డైరెక్టర్ జ్ఞానేశ్వర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు సిబ్బందితో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విమానాశ్రయంలో పనిచేసే సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాగా కాకినాడలో జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనేందుకు మధురపూడి విమానాశ్రయానికి విచ్చేసిన జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఘనస్వాగతం పలికారు.



కాకినాడలోని పరేడ్ గ్రౌండ్స్‌లో పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్.. పక్కన సాంస్కృతిక ప్రదర్శన

స్వాతంత్ర్య వేడుకలు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ముఖ్యంగా కాకినాడలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమలోని అమలాపురంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరంలో మంత్రి కందుల దుర్గేష్ జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా పోలీసు కవాతులు, సాంస్కృతిక ప్రదర్శనలతోపాటు జిల్లా స్థాయిలో అధికారులకు వివిధ పురస్కారాలను అందజేశారు. ఆ దృశ్యాలివి..





రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో జాగిలం నుంచి బొకే అందుకుంటున్న మంత్రి కందుల దుర్గేష్



రాజమహేంద్రవరంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవలో సాంస్కృతిక ప్రదర్శన





అమలాపురంలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల పరేడ్‌లో పాల్గొన్న మంత్రి వాసంశెట్టి సుభాష్, యానాంలో సాంస్కృతిక ప్రదర్శన



గోదావరిలో మువ్వన్నెల రెపరెపలు

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐపోలవరం మండలం భైరవపాలెం గోదావరిలో మత్స్యకారులు గురువారం స్వాతంత్ర్య వేడుకలు జరుపుకున్నారు. చేపలు వేటాడే బోట్లలో జాతీయ జెండాలు చేతబట్టి ర్యాలీ చేశారు. ఈ సంబరాలు అందరినీ ఆకట్టుకున్నాయి. - ఐ. పోలవరం



మౌంట్ ఎల్బ్రస్‌ను అధిరోహించిన భరణి

శిఖరాగ్రంపై జాతీయ పతాకం

అటవీశాఖ అధికారిణి సాహసయాత్ర

జిల్లా అటవీశాఖ అధికారిణి ఎస్.భరణి ఐరోపాఖండం ఎత్తయిన శిఖరం అయిన మౌంట్ ఎల్బ్రస్‌ను గురువారం మధ్యాహ్నం అధిరోహించారు. ఆమె శిఖరాగ్రంపై దేశ జాతీయ పతాకాన్ని విజయవంతంగా ఎగరవేశారు. ఆమె 5642 మీటర్ల ఎత్తును అధిరోహించారు.

- కాకినాడ కలెక్టరేట్

ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో

స్వాతంత్ర్య వేడుకలు



ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎడిషన్ ఇన్‌చార్జి, హాజరైన సిబ్బంది

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు15: ఎన్నో పోరాటాలు, సత్యాగ్రహాలతో అహింసా మార్గంలో సాధించుకున్న స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని, చరిత్రను భావితరాలకు తెలియజెప్పాల్సిన బాధ్యత మనమీద ఉందని ఆంధ్రజ్యోతి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్ ఇన్‌చార్జి బీహెచ్‌వీ మంగేష్ అన్నారు. రాజానగరం మండలం దివాన్‌చెరువు వెలుగుబంద రోడ్డులో ఉన్న ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత మహాత్మాగాంధీ చిత్రపటానికి ఎడిషన్ ఇన్‌చార్జి పూలమాలవేసి జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి మహనీయుల కృషిని గుర్తుచేస్తూ, ఎందరో త్యాగాలతో సాధించుకున్న స్వాతంత్ర్య స్వేచ్ఛను పదిలంగా కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో యాడ్స్ మేనేజరు పీవీ కృష్ణారావు, సర్క్యులేషన్ మేనేజర్ బొబ్బా గోపాలకృష్ణ, ప్రొడక్షన్ మేనేజర్ రాజేంద్ర, సిస్టమ్ ఇన్‌చార్జి శివ, జిల్లా రిపోర్టర్స్ ఇన్చార్జి ఎస్ఎస్ఎన్ సత్యనారాయణ, డెస్క్ ఇన్‌చార్జులు కిరణ్, ధనుంజయ్, సబ్‌ఎడిటర్లు వీజీ మహేశ్వరరావు, జి.శేషగిరిరావు, రాజు, స్టాఫ్ రిపోర్టర్ పీఆర్ నాగేంద్ర, స్థానిక పాత్రికేయులు, సిబ్బంది పాల్గొన్నారు.





రాజవొమ్మంగి ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకల దృశ్యం.. ఉత్తమ సేవలందించిన ఉద్యోగికి ప్రశంసాపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే



300 అడుగుల జెండాతో ర్యాలీ

అన్నవరం, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని అన్నవరంలో వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 300 అడుగుల జాతీయ జెండాతో శ్రీశారదా విద్యాలయ విద్యార్థులతో భారీ ర్యాలీ గురువారం జరిగింది. ఉదయం 8 గంటలకు స్కూల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ మెయిన్‌రోడ్డు మీదుగా దేవస్థానం కళాశాల మైదానంలో ముగిసింది. కార్యక్రమంలో వాసవీక్లబ్ సభ్యులు దాసరి మురళి, కడిమిశెట్టి సతీష్, ఉద్దగిరి చలమరాజు, బోనగిరి శ్రీనివాస్, శారదా విద్యాలయం కరస్పాండెంట్ కృష్ణవర్మ, తైక్వాండో కోచ్ కేవీ దాసరి నగేష్ పాల్గొన్నారు.

అల్లూరి స్ఫూర్తితో గిరిజనాభివృద్ధి కోసం సమన్వయ కృషి : ఐటీడీఏ పీవో

రంపచోడవరం, ఆగస్టు15: మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో గిరిజనాభివృద్ధి కోసం సమన్వయంతో కృషిచేద్దామని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పిలుపునిచ్చారు. గురువారం రంపచోడవరం ఐటీడీఏలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆయన ఎగురవేశారు. అనంతరం స్థానిక యువజన శిక్షణా కేంద్రంలో ఐటీడీఏ నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొని రంపచోడవరం ఐటీడీఏ ద్వారా జరిగే గిరిజనాభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. గిరిజన అటవీ హక్కుల కల్పన దిశగా 19,613 మందికి 65,096 ఎకరాల అటవీ భూములకు హక్కులు కల్పించామని అన్నారు. విద్య, వైద్య తదితర మౌలిక వసతుల కల్పన కోసం నిరంతర కృషి జరుగుతోందని, పీఎం జన్మన్ పథకం ద్వారా 5264 మంది ఇళ్లు లేని వారిని గుర్తించి తొలివిడతలో 1298 మందికి గృహాలు మంజూరు చేశామన్నారు. కొండరెడ్ల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా చర్యలు అమలులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అనంత ఉదయబాస్కర్ పాల్గొన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టరు ఎస్.ప్రశాంతకుమార్, రంపచోడవరం ఏఎస్పీ జగదీష్ అడహళ్లి, మాజీ ఎమ్మెల్యేలు నాగుళ్లపల్లి ధనలక్ష్మి, కోసూరి కాశీ విశ్వనాథ్, ఎంపీపీ బందం శ్రీదేవి, జడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, సర్పంచ్ మంగా బొజ్జయ్య, గిరిజన సంక్షేమ ఇన్చార్జి జాన్‌రాజ్, ఏపీవో శ్రీనివాస్, ఏవో రమణ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య స్ఫూర్తితో గిరిజనాభివృద్ధికి ప్రణాళికలు : ఎమ్మెల్యే

స్వాతంత్ర్య స్ఫూర్తితో తమ ప్రభుత్వం ద్వారా గిరిజనాభివృద్ధికి ప్రణాళికలను అమలు చేస్తామని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి అన్నారు. గురువారం రంపచోడవరం ఐటీడీఏ నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ప్రభుత్వం గిరిజనాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిధిలో ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి, ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని అభినందించారు. అతిథులకు జ్ఞాపికలు అందించారు.



అగ్ని ప్రమాదంలో దగ్ధమైన బైక్, లారీ

లారీ ట్యాంకరు నుంచి డీజిల్ లీక్‌తో అగ్నిప్రమాదం.. లారీ, బైక్ దగ్ధం

మండపేట, ఆగస్టు 15: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట బైపాస్ రోడ్డులో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో లారీ, బైక్ ఆహుతి అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాయవరం మండలం సోమేశ్వరానికి చెందిన అబ్బిరెడ్డి సింహాచలం తన లారీని మరమ్మతుల కోసం బైపాస్‌లోని ఒక మెకానిక్ షెడ్డులో ఉంచాడు. అక్కడ గ్యాస్ కటింగ్ పనులు చేస్తుండగా లారీ ట్యాంకరు నుంచి డీజిల్ లీకైంది. క్షణాల్లో మంటలు వ్యాప్తి చెందడంతో సమీపంలోని షెడ్ల నిర్వాహకులు పరుగులు తీశారు. వెంటనే మండపేట అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను అదుపు చేశారు. ఏ మాత్రం ఆలస్యమైనా ట్యాంకు పేలి భారీ ప్రమాదమే సంభవించి ఉండేది. లారీ చెంతనే ఉన్న ఒక బైక్ పూర్తి దగ్ధం కాగా, రెండు బైక్‌లు లారీ దెబ్బ తిన్నాయి. రూ.8.5 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని మండపేట ఫైర్ ఆఫీసర్ హనుమంతరావు తెలిపారు.



వాడపల్లి వసంత మండపంలో స్వామి పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం



వాడపల్లి స్వామి ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు



ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకన్నకు కిరీటాలు అందిస్తున్న దాతలు

అంగరంగ వైభవంగా పవిత్రోత్సవాలు

తిరుచీ వాహనంపై శ్రీవారి విహారం

రెండో రోజు పవిత్రోత్సవ ప్రత్యేక పూజలు

ఆత్రేయపురం, ఆగస్టు15: కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాల్లో భాగంగా రెండోరోజు గురువారం అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దోష పరిహారార్థం తిరుమల తరహాలో స్వామివారి పవిత్రోత్సవాలు వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం ఖండవిల్లి రాజేశ్వరవరప్రసాదచార్యులు బ్రహ్మత్వంలో క్రతువును వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించి ఫలపుష్పాలతో అలంకరించి వసంత మండపంలో స్వామివారి ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకం నిర్వహించారు. పవిత్రాలకు ప్రత్యేక పూజలు చేపట్టారు. విశ్వక్సేనపూజ, పవిత్ర ప్రతిష్ఠ, ప్రధాన హోమాలు, పంచామృతాభిషేకం తదితర కార్యక్రమాలను వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు నడుమ ఘనంగా నిర్వహించారు. ఉప కమిషనరు, ఈవో భూపతిరాజు కిషోర్‌కుమార్ చేతుల మీదుగా పవిత్రోత్సవ పూజలు నిర్వహించారు.

తిరుచీ వాహనం, వెండి కిరీటాలు...

స్వామివారి పవిత్రోత్సవాల్లో భాగంగా దాతలు సమర్పించిన తిరుచ్చి వాహనం, వెండికిరీటాలకు సంప్రోక్షణ పూజలు నిర్వహించి అలంకరించారు. పాలకొల్లుకు చెందిన తటవర్తి సుధాకరరావు-లక్ష్మీశారదదేవి దంపతులు స్వామివారికి తిరుచ్చి వాహనం బహూకరించారు. వాడపల్లికి చెందిన యెరుబండి రాజు, సూర్యకుమారి దంపతులు విశ్వక్సేనుల వారికి 200 గ్రాముల వెండి కిరీటం, ఉత్సవమూర్తికి కిలో వెండి కిరీటాలు తేతలి సోమసుందరరెడ్డి, సుధ దంపతులు ఇచ్చారు.

తొమ్మిది పశువులు, వ్యాన్ స్వాధీనం

గండేపల్లి, ఆగస్టు 15: గండేపల్లి జాతీయ రహదారిపై అక్రమంగా రవాణా చేస్తున్న పశువుల వ్యాన్‌ను గురువారం గండేపల్లి ఎస్ఐ శివనాగబాబు అడ్డుకుని తొమ్మిది ఎద్దులను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఎద్దులను సంరక్షణ నిమిత్తం గోశాలకు తరలించారు. ఈమేరకు దీనిపై కేసు నమోదు చేశారు. పశువులను అక్రమంగా తరలిస్తే కేసులు పెట్టి చర్యలు తీసుకుంటామన్నారు. హైవేపై ఎప్పటికప్పుడు పోలీసు గస్తీ నిర్వహిస్తామని ఎస్ఐ తెలిపారు.

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ **కోనసీమ జిల్లా**

•అమలాపురం •పి.గన్నవరం •రాజోలు •ముమ్మిడివరం •కొత్తపేట •మండపేట •రామచంద్రపురం

అయినవిల్లి: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఎం.నాగవిజయలక్ష్మి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు, పాఠశాలల వద్ద ఎస్ఎంసీ చైర్‌పర్సన్లు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. చింతనలంకలో విద్యార్థులకు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ బహుమతులు అందజేశారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

అంబాజీపేట: గంగలకుర్రు జడ్పీ హైస్కూల్లో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, తహసీల్దారు జె.వెంకటేశ్వరి ఉద్యానవన పరిశోధనా కేంద్రం అధిపతి చలపతిరావు, మాచవరం సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి జాతీయ పతాకాలను ఎగురవేశారు. చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఎంపీడీవో జీవీ సరోవర్, జడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, ఎంఈవోలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్ పాల్గొన్నారు.

జెండా మెరిసి... జనం మురిసి

78వ స్వాతంత్ర్య వేడుకల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు



అంబాజీపేటలో భరతమాత వేషధారణలో చిన్నారి





టీడీపీ కార్యాలయం వద్ద జెండా వందనంలో ఎమ్మెల్యే ఆనందరావు, ఆ పార్టీ నాయకులు, కాంగ్రెస్ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా అధ్యక్షుడు కామన ప్రభాకరరావు, అమలాపురంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మోటారు సైకిళ్ల ర్యాలీలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు

స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ముందుకు సాగాలి: కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం టౌన్, ఆగస్టు 15: స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆయన జాయింట్ కలెక్టర్ టి.నిశాంతితో కలిసి కలెక్టరేట్‌లో మహాత్మాగాంధీ, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థులకు స్వీట్లు పంచగా జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఎస్పీ బి.కృష్ణారావు జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అదనపు ఎస్పీ ఖాదర్ బాషా పాల్గొన్నారు. టీడీపీ నియోజకవర్గ కార్యాలయం వద్ద, వన్నె చింతలపూడి, అమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రెస్‌క్లబ్‌లో జాతీయ పతాకాలను ఎమ్మెల్యే ఆనందరావు ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు నక్కా రాజారత్ననాగమణి, నాయకులు మెట్ల రమణబాబు, అల్లాడ సోంబాబు, అధికారి జయవెంకటలక్ష్మి, పెచ్చెట్టి విజయలక్ష్మి, తిక్కిరెడ్డి నేతాజీ, మట్టా మహాలక్ష్మిప్రభాకర్, మంతా ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు. బండారులంకలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు కామన ప్రభాకరరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. యార్లగడ్డ రవీంద్ర, కొత్తూరి శ్రీనివాస్, వడ్డి నాగేశ్వరరావు, షకీల పాల్గొన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షుడు యాళ్ల దొరబాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. హర్ ఘర్ తిరంగాలో భాగంగా కాశిన ఫణీంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో దొరబాబు, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, కొండేటి ఈశ్వర్‌గౌడ్, గనిశెట్టి అరవింద్, బొంతు శివాజీ పాల్గొన్నారు. అమలాపురం త్రిరత్నబుద్ధవిహార్ వద్ద మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద ఎస్ఈ కె.చంటిబాబు జాతీయ పతాకాన్ని ఎగురవేయగా డీఈఈలు పీఎస్ రాజకుమార్, అన్యం రాంబాబు పాల్గొన్నారు.



రామచంద్రపురంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఆర్డీవో సుధాసాగర్



జాతీయ జెండాతో మదర్సా విద్యార్థుల ప్రదర్శన

మలికిపురం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఎంవీ సత్యవాణి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పంచాయతీల వద్ద సర్పంచ్‌లు, మలికిపురం పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ పి.సురేష్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. హైస్కూళ్ల ఎస్ఎంఎస్ చైర్‌పర్సన్లు జెండాలను ఎగురవేశారు. పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అంతర్వేది పాలెం మదర్సాకు చెందిన ముస్లిం విద్యార్థులు జాతీయ జెండాతో ప్రదర్శన నిర్వహించారు.



వాడపల్లిలో అమరవీరుల స్థూపం వద్ద...

ఆత్రేయపురం: ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కుండా అన్నపూర్ణ, తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు రాజేశ్వరరావు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ శ్రీనివాస్, మహాత్మాగాంధీ విద్యా సంస్థల వద్ద సెక్రటరీ-కరస్పాండెంట్ పీఎస్ రాజు, ఆత్రేయపురం సొసైటీ వద్ద ముదునూరి వెంకట్రాజు, వాడపల్లిలోని పోరాట యోధుల స్మారక స్థూపం వద్ద ఉప కమిషనరు భూపతి రాజు కిషోర్‌కుమార్ జెండా వందనం చేశారు. వద్దిపర్రు ఎంపీపీ పాఠశాలకు సామాజికవేత్త పాస్టర్ వజ్రకుమార్ కలర్ ప్రింటర్ బహూకరించారు. ఆత్రేయపురం చినపేటలో సమాచార శాఖ మాజీ జాయింట్ డైరెక్టర్ ఎం.ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.



మొగల్లమూరులో 70 అడుగుల జాతీయ పతాకంతో...

అల్లవరం: గోడి గురుకుల పాఠశాల, అల్లవరం హైస్కూలు వద్ద ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అల్లవరం మండల పరిషత్ వద్ద ఎంపీపీ ఇళ్ళ శేషగిరిరావు జెండా ఎగురవేయగా జడ్పీటీసీ కొనుకు గౌతమి, ఎంపీడీవో బీఎస్ఎస్ కృష్ణ మోహన్ పాల్గొన్నారు. మొగళ్ళమూరులో వర్తక సంఘం ఆధ్వర్యంలో 70 అడుగుల జాతీయ పతాకాన్ని ఊరేగించారు. ఓడలరేవు బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల వద్ద అధినేత కనకయ్య, పంచాయతీల వద్ద సర్పంచ్‌లు, అల్లవరం తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు, పాఠశాలల వద్ద ఎస్ఎంసీ చైర్‌పర్సన్లు జెండాలను ఎగురవేశారు. గాంధీ, అల్లూరి, భరతమాత వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు సాధనాల వెంకట్రావు, రుద్రరాజు పవిత్ర, రాయుడు విష్ణు, నడింపల్లి సుబ్బరాజు, దాకారాపు చిరంజీవి, తిక్కిరెడ్డి శ్రీను, రొక్కాల విజయలక్ష్మి, రాకాపు విజయలక్ష్మి, బొమ్ము బాలవేణి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



దంగేరులో పారిశుధ్య కార్మికులకు సన్మానం

కె.గంగవరం: ఎంపీపీ పంపన నాగమణిసుబ్బారావు, తహసీల్దారు కె.సూర్యారావు, ఎస్ఐ కె.జానీబాషా, ఎంఈవో ఎ.నాగరాజు, పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు, పాఠశాలల్లో ఎస్ఎంసీ చైర్‌పర్సన్లు జెండా వందనం చేశారు. ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పలు పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రతిభా పురస్కారాలు పంపిణీ చేశారు. దంగేరు పంచాయతీ వద్ద పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. సర్పంచ్ కొప్పిశెట్టి వెంకటరమణ, మాజీ సర్పంచ్ రావిపాటి వెంకట గణేష్ చౌదరి, కూటమి నాయకులు పాల్గొన్నారు.



అంగరలో జాతీయ నాయకుల వేషధారణలో...

కపిలేశ్వరపురం: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, దుర్గారావు, తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు పి.చిన్నారావు, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీడీపీవో ఎ.గజలక్ష్మి, వెలుగు కార్యాలయం వద్ద ఏపీఎం దుర్గాప్రసాద్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. పంచాయతీలు, పాఠశాలల్లో స్వీట్లు, మిఠాయిలు, చాకెట్లు పంపిణీ చేశారు. కపిలేశ్వరపురం మండల పాస్టర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. కపిలేశ్వరపురం సర్పంచ్ సాకా శ్రీనివాస్ జెండా వందనం చేసి పారిశుధ్య కార్మికులను సన్మానించారు. సీనియర్ సిటిజన్లను సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, ఎంపీటీసీలు పలివెల మధు, మేడిశెట్టి దుర్గారావు, సర్పంచ్ సాకా శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దారు వెంకటేశ్వరరావు, ఎంఈవో కె.తాతారావు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మండపేటలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు



ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి జడ్పీ హైస్కూల్లో జాతీయ పతాకానికి అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు



రావులపాలెంలో విద్యార్థినుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ఆలమూరు మండలం చెముడులంకలో జెండా వందనం చేస్తున్న సీఐ విద్యాసాగర్

మండపేట: పట్టణంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రుశ్రీవరప్రకాష్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి, కమిషనరు బి.రాములు జాతీయ జెండాను ఎగురవేశారు. అక్షర పాఠశాలలో కరస్పాండెంట్ రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ ఎస్ఐ హరికోటి శాస్త్రి, ఏఎస్ఐ చిన్నారావు జాతీయ జెండాను ఎగురవేశారు. ద్వారపూడిలో మహాత్మాగాంధీ హోల్‌సేల్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో 200 మీటర్ల జాతీయ జెండాతో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మండపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఉండమట్ల వాసు జెండా వందనం చేశారు. ద్వారపూడిలో టీడీపీ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు యరగతపు బాబ్జీ, జనసేన యువనేత మర్రెడ్డి లక్షణరావు తదితరులు పాల్గొన్నారు. ద్వారపూడిలో భరతమాత, గాంధీజీ, అల్లూరి సీతారామరాజు వేషధారణల్లో చిన్నారులు ఆకట్టుకున్నారు. జనసేన కార్యాలయం వద్ద ఆ పార్టీ నాయకులు, బీజేపీ కార్యాలయం వద్ద జిల్లా ఉపాధ్యక్షుడు కోన సత్యనారాయణ, నియోజకవర్గ ఇన్‌చార్జి కె.సాయిరాం, వైసీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తనయుడు పృథ్వీరాజ్, కాంగ్రెస్ కార్యాలయం వద్ద ఆ పార్టీ నాయకులు జెండా పండుగలో పాల్గొన్నారు.

రాయవరం: మండల పరిషత్, తహసీల్దారు కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, జూనియర్ కళాశాల వద్ద జాతీయ పతాకాలను ఎగురవేశారు. మండలంలోని 12 పంచాయతీల వద్ద సర్పంచ్‌లు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, బ్యాంకులు, ప్రైవేటురంగ సంస్థల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. రాయవరం భాష్యం స్కూల్ వద్ద ప్రిన్సిపాల్ పట్నాల శ్రీనివాసగుప్తా జెండాలను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆయా కార్యక్రమాల్లో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రామారావు, టీడీపీ నేత వుండవిల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం: ముమ్మిడివరం లంకతల్లమ్మ ఆలయం వద్ద, బళ్ల గేటు సెంటర్లోని మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ శ్రేణులు జాతీయ జెండాను ఎగురవేశారు. నేతలు తాడి నరసింహరావు, దొమ్మేటి రమణకుమార్, విళ్ల వీరాస్వామినాయుడు, చెల్లి ఆశోక్, జాగు రాంబాబు పాల్గొన్నారు. నగర పంచాయతీ కార్యాలయం వద్ద వేడుకల్లో వైస్ చైర్మన్ రెడ్డి హేమసుందరి, కమిషనరు వెంకట్రామిరెడ్డి, దివి మహాలక్ష్మి, మేనేజరు నూకరాజు పాల్గొన్నారు. ముమ్మిడివరం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కోలా గంగాభవాని, బాలాజీ కాన్వెంట్‌లో ప్రముఖ వైద్యుడు నేమాని జగన్మోహన్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జెండా పండుగల జరిగింది. తారా జూనియర్, డిగ్రీ కళాశాలల్లో అమలాపురం ఎస్‌కేబీఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ వక్కలంక కృష్ణమోహన్, శ్రీకృష్ణదేవరాయులు డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ గణేశుల బ్రహ్మానందం జాతీయ జెండాలను ఎగురవేశారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో కేవీ నరసింహారావు, ఎంఈవో బి.రమణశ్రీ, కోలా బాబీ పాల్గొన్నారు.

ఐ.పోలవరం: ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ మోర్త రాణీమిరియం జ్యోతి, తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు కె.కాశీవిశ్వేశ్వరరావు, పాత ఇంజరం పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ భానుప్రసాద్, మురమళ్ల శ్రీసాయిపబ్లిక్ స్కూల్ వద్ద ప్రముఖ వైద్యుడు సత్యనారాయణరాజు జాతీయ పతాకాలను ఎగురవేశారు. గుత్తెనదీవి సాయిరాం విద్యానికేతన్, మురమళ్ల శాంతినికేతన్, బీవీ స్కూల్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేశనకుర్రు, పేర్రాజుచెరువు, పితానివారిపాలెం, పాత ఇంజరం, టి.కొత్తపల్లి గ్రామాల్లో వేడుకలు జరిగాయి. ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పలుచోట్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకున్నారు. ఎంపీడీవో జమాల్, సలాది శ్రీనివాసరావు, మల్లిబాబు, పెన్మెత్స వాసురాజు, బొంతు కనకారావు, ఏఎస్ఐలు వెంకటేశ్వరరావు, ర్యాలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంతర్వేది: సఖినేటిపల్లి మండల పరిషత్, తహసీల్దారు, ఎంఈవో కార్యాలయాలతో పాటు పోలీస్‌స్టేషన్, సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాల వద్ద స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. అంతర్వేది ఆలయం ప్రధాన గోపురం ఎదురుగా జాతీయ జెండాను సహాయ కమిషనరు వి.సత్యనారాయణ ఎగురవేసిన అనంతరం అర్చకులు వేదమంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్‌లు పోతురాజు నరసింహరావు, కిషోర్, చిట్టిబాబు, ఎంపీటీసీ బాబూరావు, నాగరాజు, సాయికుమారి, అంజి పాల్గొన్నారు. సఖినేటిపల్లిలంక హైస్కూలు వద్ద హెచ్ఎం గునిశెట్టి మల్లికార్జునరావు-అన్నపూర్ణ దంపతులు పారిశుధ్య కార్మికుడు పి.అప్పారావు-వెంకటరమణ దంపతులను నూతన వస్త్రాలు, దుశ్శాలువా, పూలమాలతో సత్కరించారు. సర్పంచ్ రేపూరి రాజేశ్వరి ఏసునరసింహరాజా, ఎస్ఎంసీ చైర్మన్, నేషనల్ గ్రీన్‌కోర్ స్టేట్ మోనటరింగ్ అధికారి జి.ప్రభావతి, పాల్గొన్నారు.



పి.గన్నవరం మండలం గంటి పెదపూడిలో స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

పి.గన్నవరం: తాను మొట్టమొదటిగా చదువుకున్న గంటి పెదపూడి పాఠశాలలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ జాతీయ జెండాను ఎగురవేశారు. గోదావరి వరదల నేపథ్యంలో వచ్చిన ఎన్డీఆర్ఎఫ్ బృందంతో కలిసి స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు. నరేంద్రపురం గురుకుల పాఠశాల, ముంగండ హైస్కూలు, పి.గన్నవరం హైస్కూలు, సాయితేజ స్కూలు, జనసేన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జాతీయ జెండాలను ఎగురవేశారు. తహసీల్దారు, మండల పరిషత్ కార్యాలయాలతో పాటు పోలీస్‌స్టేషన్‌లో మువ్వన్నెలు రెపరెపలాడాయి. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, ఎంపీడీవో సీహెచ్ త్రిశూలపాణి, సంసాని పెద్దిరాజు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కుమార్, నక్కా సత్యనారాయణ, తాటికాయల శ్రీనివాస్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మామిడికుదురు: నగరం ఏఎంసీ కార్యాలయం, పాశర్లపూడి హైస్కూలు వద్ద ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఎంపీపీ కుసుమ వనజాకుమారి, డిప్యూటీ తహసీల్దారు కె.శరణ్య, ఏఎస్ఐ కృష్ణ జాతీయ పతాకాలను ఎగురవేశారు. నగరంలోని అంజుమనే హుస్సేనియా సంఘ భవనం వద్ద అధ్యక్షుడు అబేద్ ఆలీ జాతీయ జెండా ఎగురవేసి విద్యలో ప్రతిభ కనబరిచి ఐదుగురు విద్యార్థులకు రూ.2వేలు చొప్పున అందించారు.

రాజోలు: మండలంలోని శివకోటి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, శివకోటిలో 18 ఎకరాల కాలనీలోని బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో జాతీయ జెండాలను ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ఎగురవేశారు. రాజోలు ఎంపీపీ కేతా శ్రీను, గుబ్బల శ్రీనువాస్, చాగంటి స్వామి, సర్పంచ్ నక్కా రామారావు, ఎంపీటీసీలు ఉండ్రు సుర్యారావు, బొడ్డు కృష్ణారావు, ఎస్ఎంసీల చైర్‌పర్సన్లు గుండుబోగుల పెద్దకాపు, పినిశెట్టి బుజ్జి, గెడ్డం మహాలక్ష్మీప్రసాద్, పసుమర్తి త్రినాథ స్వామి, రావి మురళి, ఇసుపకల్లి బంగారం, కడలి కపిల్ పాల్గొన్నారు.

కొత్తపేట: వాడపాలెం, కొత్తపేట పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రి, రూరల్ బ్యాంక్, కాపు కల్యాణ మండపం వద్ద జాతీయ జెండాలను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఎగురవేశారు. ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో జీవీవీ సత్యనారాయణ, డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ కేవీ రమణ, ప్రభుత్వ కార్యాలయాల వద్ద, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మార్గాని గంగాధర్, వాడపాలెం సందీప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మీభాస్కరరావు, పాలూరి సత్యానందం, సలాది చిన్ని, యల్లమిల్లి జగన్మోహన్, గుబ్బల మూర్తి, కముజు వెంకటేశ్వరరావు, దేవపాటి వెంకటేశ్వరరావు, పెనుమల్ల అన్నవరం, బయ్యే రాంబాబు, కొప్పిశెట్టి వాసు పాల్గొన్నారు.

రావులపాలెం: రావులపాలెం జడ్పీ పాఠశాలలో, అరటి మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కేవీ సత్యనారాయణరెడ్డి, చిలువూరి సతీష్‌రాజు, గుత్తుల పట్టాభిరామారావు, కోట సోమేష్, నందం వీర వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కర్రి వెంకటలక్ష్మీనాగదేవి, పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ జేమ్సురత్నప్రసాద్, రూరల్ సర్కిల్ కార్యాలయం వద్ద సీఐ విద్యాసాగర్ జెండాలను ఎగురవేశారు.



రాజోలు మండలం శివకోటిలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

ఆలమూరు: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, చెముడులంక షిర్డీసాయి విద్యానికేతన్‌లో రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్, ఆలమూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అశోక్, ఆలమూరు పంచాయతీలో సర్పంచ్ నాతి లావణ్య జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆలమూరు శ్రీసిద్ధార్థ హైస్కూల్‌లో అధినేత కె.ముల్లారావు, చెముడులంక షిర్డీ సాయి విద్యానికేతన్‌లో డైరెక్టర్ ఉమారాణి గౌరవ వందనం స్వీకరించారు. మండలంలోని పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఎగురవేశారు.

ఉప్పలగుప్తం: భీమనపల్లి జడ్పీ హైస్కూల్లో ఎస్ఎంసీ చైర్మన్ గుర్లింక చిన్నా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సర్పంచ్ పెయ్యల రాజ్‌కుమార్, కూటమి నాయకులు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, ఆకేటి పెద్ద, కంకటాల రాము, ఎంపీటీసీ నాగులపల్లి శేషవేణి, జనసేన నాయకులు పాల్గొన్నారు. ఉప్పలగుప్తం ఎంపీడీవో, ఆరోగ్య కేంద్రాల వద్ద ఎంపీపీ దంగేటి వీరఅచ్యుతజానకిరాంబాబు, భీమనపల్లి పీహెచ్‌సీలో ఎంపీటీసీ దేశంశెట్టి నాగరత్నకుమారి, గొల్లవిల్లి హైస్కూల్ వద్ద ఎస్ఎంసీ చైర్మన్ వాలా సత్యనారాయణమూర్తి, భట్నుపాలెం ఏవీఎస్ఎన్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ అడపా గోపి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. తహసీల్దారు వాసా వీఎస్ దివాకర్, వ్యవసాయాధికారి జి.కుమార్‌బాబు తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు.

రామచంద్రపురం (ద్రాక్షారామ): ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో ఎస్.సుధాసాగర్, కోర్టుల ప్రాంగణంలో సినియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు జాతీయ జెండాలను ఎగురవేశారు. జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లిమురళి, కార్యదర్శి వాడ్రేవు సాయిప్రసాద్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ వద్ద అధ్యక్షుడు పిల్లి మురళి, మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవిశ్రీధర్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కమిషనరు బి.శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఏరియా ఆసుపత్రి వద్ద ఏఎంసీ మాజీ చైర్మన్ గరిగిపాటి సూర్యనారాయణమూర్తి, సీఐ కార్యాలయం వద్ద సీఐ కడియాల అశోక్ జెండా వందనం చేశారు. రామచంద్రపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ అంబటి భవానీ జాతీయ జెండా ఎగురవేశారు. ఎంపీడీవో శ్రీరామచంద్రమూర్తి, ఎంఈవో శ్రీనివాస్, ఈవోపీఆర్డీ షెలట్‌రాజు, కో-ఆప్షన్ సభ్యుడు అలీషా, సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దారు వెంకటేశ్వరరావు, ద్రాక్షారామ పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ ఎం.లక్ష్మణ్, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కొత్తపల్లి అరుణ జెండా వందనం జరిగింది.

యానాం: స్థానిక జీఎంసీ బాలయోగి క్రీడా ప్రాంగణంలో ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి ఆధ్యక్షతన జరిగిన స్వాతంత్ర్య వేడుకలకు పుదుచ్చేరి ప్రజా పనులశాఖ మంత్రి కె.లక్ష్మీనారాయణన్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసులు, విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. శాంతి కపోతాలను, మువ్వన్నెల బెలూన్లను గాలిలోకి ఎగురవేశారు. వివిధ పాఠశాలల విద్యార్థులు, చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అకట్టుకున్నాయి. ఎస్పీ రాజశేఖరన్, మున్సిపల్ కమిషనరు ఖండవల్లి రామకృష్ణ, సీఐ షణ్ముగం పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు



కె.గంగవరం, ఆగస్టు 15: మండలంలోని సత్యవాడ గ్రామానికి చెందిన కొలగారపు వీర వెంకట సత్యనారాయణ (58) కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ నెల 29వ తేదీ రాత్రి ఇంటి వద్ద నుంచి బయటకి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లి తిరిగిరాలేదు. చుట్టుపక్కల, బంధువుల ఇళ్ల వద్ద గాలించినా ఆచూకీ తెలియలేదు. అతడి భార్య వెంకటలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పామర్రు ఎస్ఐ కె.జానీబాషా చెప్పారు.



మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ

ఆత్రేయపురం, ఆగస్టు 15: మండలంలోని ఉచ్చిలి ఉన్నత పాఠశాలలో చదివి 10వ తరగతిలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు రూ.5వేలు, రూ.4వేలు, రూ.3వేలు చొప్పున స్కాలర్‌షిప్‌లను, హైస్కూల్‌కు పది కుర్చీలను వెచ్చా అనిల్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో సమకూర్చారు. గురువారం వాటిని వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ తోటకూర సుబ్బరాజు అందజేశారు. కార్యక్రమంలో ముదునూరి నరేంద్రవర్మ, ఎస్ఎంసీ చైర్‌పర్సన్ బోడపాటి శాంతికుమారి, ఎంపీటీసీ మట్టా లక్ష్మి, అనిల్, మిత్రులు పాల్గొన్నారు.



సత్తిరాజు

గంధం పల్లంరాజుకు పితృ వియోగం

అమలాపురంటౌన్, ఆగస్టు 15: ప్రముఖ వ్యాపారవేత్త, టీడీపీ సీనియర్ నాయకుడు గంధం పల్లంరాజు తండ్రి సత్తిరాజు (85) అమలాపురంలోని ప్రైవేటు ఆసుపత్రిలో గురువారం ఉదయం తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య సత్యవతితో పాటు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పితృ వియోగంతో బాధపడుతున్న పల్లంరాజును మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, గిడ్డి సత్యనారాయణ, టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అల్లాడి సోంబాబు పరామర్శించి ఓదార్చారు.